క్లుప్తంగా

'న్యూ జుపిటర్' ఆవిష్కరణ



వాహనం ప్రారంభిస్తున్న లావణ్య

నల్లగొండ టూటౌన్ : జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ఆర్వీ టీవీఎస్ షోరూంలో గురువారం ఇన్‌చార్జి ఆర్డీఓ లావణ్య టీవీఎస్ న్యూ జుపిటర్ 113సిసి వాహనాన్ని ఆవిష్కరించారు. అనంతరం షోరూం జనరల్ మేనేజర్ మాకమల్ల శివకుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీ నుంచి అక్టోబర్ 15 వరకు కొనుగోలు చేసే ప్రతి వాహనంపై రూ.14,999 విలువచేసే స్మార్ట్ టీవీని ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో షోరూం ఎండి చైతన్యరెడ్డి, నెట్వర్క్ మేనేజర్ యాదగిరి, సర్వీస్ మేనేజర్ ఇంద్రసేన, టీవీ ఎస్ సిఎస్ కంపెనీ ప్రాతినిధులు విశాల్ విక్రమ్ సింగ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ట్రాఫిక్ సీఐగా రాజు



నల్లగొండ క్రైం : నల్లగొండ పట్టణ ట్రాఫిక్ సీఐగా రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సీఐగా పనిచేసిన క్రాంతి హైదరాబాద్‌కు బదిలీఅయ్యారు. తిప్పర్తి ఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఎస్ఐ రాజుకు ఆగస్టులో సీఐగా పదోన్నతి లభించింది.

యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గోవర్ధన్

నల్లగొండ టౌన్ : పట్టణానికి చెందిన లొడంగి గోవర్ధన్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావుయాదవ్ గోవర్ధన్‌కు నియామక పత్రం అందజేశారు.

దెబ్బతిన్న పత్తి పంటల పరిశీలన



ఎండిన పత్తి చేనును పరిశీలిస్తున్న ఏఓ పద్మజ

మునుగోడు : ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీరు నిలిచి దెబ్బతిన్న పత్తి పంటలను గురువారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పద్మజ రైతులకు సలహాలు, సూచనలు చేశారు. నీట మునిగి ఎండిపోయిన చేలకు 3.1 లీటరు నీటిలో 3గ్రామాలు సీఓసీ మందు కలిపి మొక్క కాండం నుంచి తడిచేలా పిచికారీ చేయాలని సూచించారు. అదే విధంగా పత్తి మొక్కలు యధాస్థితికి వచ్చేందుకు 1లీటరు నీటిలో 13.0.45 లేదా 19.19.19ని 10గ్రాములు కలిపి మొక్కలకు పిచికారీ చేయాలని సూచించారు. ఆమె వెంట ఏఈఓ నర్సింహ, రైతులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బడుగుల నరేందర్‌యాదవ్, కోట మల్లికార్జునరావు, గుత్త మాధవరెడ్డి, కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రం ఎదుట రైతుల ధర్నా

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పాడి రైతులకు పాల తూకంలో తేడాలు వస్తూ డబ్బులు సక్రమంగా ఇవ్వడం లేదని, పాల కేంద్రం సహకార సంఘంలో నూతన సభ్యత్వాలను ఇవ్వడం లేదని ఆరోపిస్తూ ఆ గ్రామానికి చెందిన పాడి రైతులు గురువారం ఆ గ్రామంలోని పాలకేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాడి రైతులు మాట్లాడారు.

ప్రహరీ లేక పరేషాన్

- పాఠశాల ఆవరణలోకి వస్తున్న పశువులు
- చోరీకి గురవుతున్న తరగతి గదుల్లోని ఫర్నిచర్



ప్రహరీ లేని ఎల్లలగూడెం ప్రాథమిక పాఠశాల

మునుగోడు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేక ఇబ్బందులు తలెతుతున్నాయి. మండల వ్యాప్తంగా 27 గ్రామాల్లో మొత్తం 42 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 28 పాఠశాలలకు పూర్తిగా ప్రహరీ నిర్మాణం చేయగా మిగతా 8 పాఠశాలలకు సగం వరకు నిర్మించి వదిలేశారు. ఆరు పాఠశాలలకు ప్రహరీనే నిర్మించలేదు. ఊకొండిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, బీరేల్లిగూడెం ప్రాథమిక పాఠశాల, కాశవారిగూడెం, మదానాపురం, కల్వకుంట్ల, వెల్మకన్నె, తుర్కగూడెం, దుబ్బకాల్వ తదితర పాఠశాలలకు ప్రహరీ నిర్మించకపోవడంతో భద్రత కరువైంది. మైదానంలోకి పశువులు, పందులు రావడంతోపాటు, రాత్రి సమయంలో పలువురు పాఠశాల మైదానంలో మద్యం సేవించడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా దుండగులు తరగతి గదుల్లోని ఫర్నిచర్ చోరీకి గురవుతోంది. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని పాఠశాలలకు ప్రహరీ నిర్మించాలని విద్యార్థులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రహరీ లేక ఇబ్బందులు పడుతున్నాం

ఎల్లలగూడెం ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మైదానంలో చెట్లు నాటితే వాటిని పశువులు తినేస్తున్నాయి. సాయంత్రం సమయంలో ఇతరులు పాఠశాలలోకి ప్రవేశిస్తున్నారు.

– వెంకన్న గౌడ్, ఎల్లలగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం

నివేదిక పంపించాం



మండలంలోని ఆరు పాఠశాలలకు ప్రహరీ లేదు. మరో 8 పాఠశాలలకు అసంపూర్తిగా నిర్మించారు. వాటిని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని ఉన్నత అధికారులకు నివేదిక పంపించాం.

– నర్సింహ, మండల విద్యాధికారి

మ్యారేజి బ్యూరోలు మంచి సంబంధాలు కలపాలి



మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండటౌన్ : మ్యారేజి బ్యూరోలు మంచి సంబంధాలు కలిపి నిరుపేద ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి సూచించారు. గురువారం పట్టణంలో జరిగిన ఆల్ ఉమెన్ మ్యారేజి బ్యూరో, సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మ్యారేజి బ్యూరోల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మ్యారేజి బ్యూరోల సమావేశం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, పేదల కుమార్తెలకు సంబంధాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా మ్యారేజి బ్యూరోలు సంబంధాలు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌కె.అజీద్, ఎ.ఎ.ఖాన్, జానిపాష, చాంద్‌పాష, గఫూర్, భూపాల్‌రెడ్డి, మునీర్‌ఖాన్, సుల్తానా, శ్రీదేవి, రజిత, దేవులమ్మ, శ్రీదేవి, రాజు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

చండూరు : భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విమర్శిస్తూ అవమానపరిచిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, తడకమల్ల శ్రీధర్, నరేష్, సామ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : రాహుల్‌గాంధీ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను విమర్శిస్తూ జాతి ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ పట్టణంలో బీజేపీ నాయకులు గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, చినేని జానయ్య, సాయన్న, రాములు, మురళి, శ్రీను పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి పోషకాహారం ఎంతో అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణి

రామగిరి(నల్లగొండ) : ప్రతిఒక్కరికి మానసిక, శారీరక దృఢత్వానికి పోషకాహారం ఎంతో అవసరమని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి న్యూట్రిషనిస్ట్ పి.కళ్యాణి అన్నారు. గురువారం ఎన్జీ కళాశాలలో భాగ్య కమిటీ, మహిళా సాధికారత విభాగం, జువాలజీ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు పోషకాహారం, సమతుల్య ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కళ్యాణి హాజరై మాట్లాడారు. కౌమార దశ నుంచి అమ్మాయిలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా కోడిగుడ్లు, ఆకుకూరలు, పాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, భాగ్య కమిటీ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ జి.భాగ్యలక్ష్మి, అధ్యాపకులు శివరాణి, సావిత్రి, సరిత, మహేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందుకుంటున్న నాయకులు

నల్లగొండ : పట్టణంలో పీఆర్‌టీయూ జిల్లా కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన జిల్లా కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా కె.ఆంజనేయప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.మధుసూదన్, కోశాధికారిగా గాదె స్వామి, అసోసియేట్ అధ్యక్షుడిగా లావణ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అనూజ, జిల్లా కమిటీ మెంబర్‌గా జీనత్ భాను, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా వెంకటరమణ, గడ్డం నర్సిరెడ్డి, బత్తుల వెంకన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కె.నరసింహలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి గాదె లింగస్వామి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా సైదిరెడ్డి

కనగల్ : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఏమిరెడ్డి సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుర్రం కేశవులు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పాశం రామకృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశం, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఈగల స్వరూప్‌రెడ్డి, విజయలక్ష్మి, కార్యదర్శులుగా మోహన్‌బాబు, నరసింహ మహిళా కార్యదర్శిగా మాధవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరనిలోటు



నల్లగొండ : పట్టణంలోని సీపీఎం డివిజన్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



నకిరేకల్ : ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ టౌన్ : సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థి ఉద్యమం నుంచి పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎదిగిన ఏచూరి పోరాట జీవితాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, లక్ష్మీనారాయణ, ప్రభావతి, సలీం, నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, గంజి మురళీధర్, తుమ్మల పద్మ, సైదులు, శంకరయ్య, చారి, భిక్షం, వెంకటేశం, నర్సింహ, కృష్ణారెడ్డి, సరోజ, సాజిద్, మహబూబ్‌అలీ, అశోక్, జానయ్య, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి, పార్టీకి తీరనిలోటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారం నరేష్, కంభంపాటి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం గురువారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకురాలు కందాల ప్రమీల మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ప్రకాష్‌రావు, కృష్ణారెడ్డి, భాస్కర్, వంటిపాక కృష్ణ, నాగయ్య, స్వరూప పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

చిట్యాల : సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి, కార్మిక, కర్షక పోరాటాలకు తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. గురువారం పట్టణంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అక్బర్, పట్టణ కార్యదర్శి షరీఫ్, కాంగ్రెస్ మండల నాయకులు ఏనుగు అంజిరెడ్డి, బీఎస్‌సీ నాయకులు గ్యార మారయ్య, సీపీఎం మండల నాయకులు అక్కనపల్లి నాగయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, కల్లూరి కుమారస్వామి, ఐతరాజు యాదయ్య పాల్గొన్నారు.

తిప్పర్తి : సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానికంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, గణేష్ పాల్గొన్నారు.

చండూరు : సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి బాధాకరమని ఆ పార్టీ మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశంగౌడ్, చండూరు మండల సహాయ కార్యదర్శి ధనుంజయగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నల్లగొండ : ఏచూరి మృతి ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం గురువారం నివాళులర్పించారు.

వినాయక విగ్రహాల వద్ద పూజలు, అన్నదానాలు



నల్లగొండ : రామకోటి స్థూపం దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ అండాల్‌వీధిలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణపతి యూత్ ఆధ్వర్యంలో గురువారం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి కవిత దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు, వెంకన్న, వెంకటేశ్, సత్య, కోటి, ఏసు శ్రీనాథ్, గురు, అనిల్, ధను, క్రాంతి, కార్తీక్, విఘ్నేష్, సూరి, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

వల్లభరావు చెరువును పరిశీలించిన ఆర్డీఓ

రామగిరి(నల్లగొండ) : గణేష్ నిమజ్జనం జరిగే నల్లగొండ పట్టణంలో వల్లభరావు చెరువును ఆర్డీఓ రవి గురువారం పరిశీలించారు. చెరువులో నీటి లెవల్ పెంచాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చెరువు వద్ద శానిటేషన్, క్రేన్ల సంఖ్య పెంచాలని మున్సిపల్ సిబ్బంది తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

గణనాథునికి ఎమ్మెల్యే పూజలు

కేతేపల్లి : మండలంలోని కేతేపల్లి, ఉప్పలపహాడ్, కొప్పోలు, భీమారం తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు నిర్వహించారు. అదే విధంగా ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.శ్రీనివాస్‌యాదవ్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, ఎ.మహేందర్‌రెడ్డి, బొజ్జ సుందర్, బడుగుల నరేందర్, రవి, జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద టీపీసీసీ కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి దైద రవీందర్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, నందిపాటి మహేష్, గణేష్ పాల్గొన్నారు.

ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

తిప్పర్తి : వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని సిలార్ మియాగూడెంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి ఉమ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, నాయకులు బద్దం సుధీర్, చింతకుంట్ల సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సంజీవ, మోష, అంజి పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

వినాయక విగ్రహం వద్ద అన్నదానం

శాలిగౌరారం : వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా మండలంలోని వల్లాల గ్రామంలో శ్రీపార్వతీ శంభులింగేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



కేతేపల్లిలో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ : పట్టణంలోని బీటీఎస్ ఫారెస్ట్ ఆఫీస్ వద్ద పూజలో పాల్గొన్న భక్తులు



శాలిగౌరారం : వల్లాలలో అన్నదానం చేస్తున్న నాయకులు

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు



రైతులతో కంపెనీ ప్రతినిధులు

శాలిగౌరారం : రైతులు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బహుళజాతికి చెందిన బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బొజ్జం వెంకటేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగు, సస్యరక్షణ చర్యలు, దిగుబడుల పెంపు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పత్తి, వరి, నిమ్మ పంటల సాగు, శాస్త్రీయ విధానాల గురించి రైతులకు వివరించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందేందుకు విత్తన ఎంపిక నుంచి పంటల దిగుబడులు చేతికి అందే వరకు తీసుకోవాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంపెనీ నూతన ఉత్పత్తులను రైతులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కంపెనీ సీనియర్ రీజనల్ మేనేజర్ ఆర్.నరేశ్, రైతు ప్రతినిధులు మురారిశెట్టి కృష్ణమూర్తి, గుజిలాల్ శేఖర్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనాలు..



నల్లగొండ : వల్లభరావు చెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు తీసుకెళ్తున్న యువకులు





రామగిరి(నల్లగొండ) : వల్లభరావు చెరువు వద్ద పరిశీలిస్తున్న ఆర్డీఓ రవి



నల్లగొండ : శోభాయాత్రలో పాల్గొన్న యువకులు



నల్లగొండలోని శ్రీనగర్ కాలనీలో గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న యువకులు



నల్లగొండ : వల్లభరావు చెరువు వద్ద నిమజ్జనం చేసి బాయ్ బాయ్ గణేష్ అంటున్న చిన్నారులు

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

నకిరేకల్ : పట్టణంలోని పీఆర్‌టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వంటల ఆనంద్‌బాబు, ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ల సుధాకర్, సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లగిశెట్టి సత్యనారాయణ, ప్రతినిధులు కడారి అనిత, కప్పల యాదయ్య, ముస్కు కవిత, మారుపాక నర్సయ్య, మండడి చంద్రారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రమేష్, పున్న శ్రీను, గుత్తా ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో హైదరాబాద్ వనస్థలిపురం మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వారిచే రిటైర్డ్ ఉద్యోగులకు శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్‌చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

నల్లగొండ రూరల్ : సౌత్ సెంట్రల్ రైల్వేలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.లక్ష్మీనారాయణ, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దండంపల్లి సత్తయ్యగౌడ్ అన్నారు. గురువారం నల్లగొండ రైల్వే స్టేషన్‌లో ఈనెల 22న హైదరాబాద్‌లో నిర్వహించే రైల్వే కాంట్రాక్టు కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో రైల్వే కార్మికులు సముద్రాల యాదమ్మ, సైదమ్మ, కోటేశ్వరి, సైదులు, నాగలక్ష్మి, రవి, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రత్యేక స్టాప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ రూరల్ : ఆర్టీసీ ప్రత్యేక స్టాప్‌లను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం రాజశేఖర్ గురువారం తెలిపారు. మిర్యాలగూడ నుంచి హైదరాబాద్ వెళ్లే నాన్‌స్టాప్ బస్సులను నార్కట్‌పల్లి శివారులో, నల్లగొండ బైపాస్‌లో నిలుపుతున్నట్లు తెలిపారు. ఉదయం 4.30నుంచి రాత్రి 9గంటల వరకు ఈ సౌకర్యం ఉంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటించాలి

నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే డీఏ ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం అన్నారు. గురువారం పట్టణంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, నరేష్, సంధ్యారాణి, వెంకట్‌రెడ్డి, యాలాద్రి ఉన్నారు.